

హుస్నాబాద్ టౌన్ : హరిత దినోత్సవం సందర్భంగా మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న



హుస్నాబాద్ రూరల్ : పోతారం(ఎస్)లో మొక్క నాటుతున్న ఎంపీపీ



కోహెడ : బస్వాపూర్‌లో మొక్క నాటుతున్న ఎంపీపీ కీర్తి



మద్దూరు : నర్సాయపల్లిలో మొక్క నాటుతున్న సర్పంచ్ లలితాకృష్ణారెడ్డి

# 'హరిత' సంబురం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హుస్నాబాద్, చేర్యాల నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో హరిత ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం పెంచాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మానవ మనుగడకు చెట్లే మూలాధారమన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో అడవుల శాతం పెరిగిందన్నారు. మొక్కలు నాటడం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– హుస్నాబాద్/చేర్యాల, జూన్ 19

హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న ఏసీపీ సతీశ్





కొమురవెల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎస్సై చంద్రమోహన్ యాదవ్



బెజ్జంకిలో మొక్క నాటుతున్న ఎంపీపీ లింగాల నిర్మల



మద్దూరు : అర్జునపట్ల గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటుతున్న సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి



చేర్యాల మండలం శభాష్‌గూడెంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, నాయకులు



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ కరుణాకర్

## విద్యారంగానికి పెద్దపీట

చేర్యాల, జూన్ 19 : విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీపీ కరుణాకర్ అన్నారు. సోమవారం మండలంలోని శభాష్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నాకిరణ్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఎస్ఎంసీ చైర్మన్ కనకయ్య, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

హుస్నాబాద్, జూన్ 19 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించనున్న విద్యాదినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సోమవారం ప్రకటనలో కోరారు. విద్యాదినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 'మనఊరు–మనబడి' పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

# ఎంపీడీవో వర్సెస్ కార్యదర్శులు

**ముస్త్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసిన ఎంపీడీవో**



ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

చేర్యాల, జూన్ 19 : మండలంలో వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో సయ్యద్ తారీఖ్‌అన్వర్‌కు మధ్య దూరం పెరిగింది. తమను బదిలీ చేయాలని కోరుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీపీ కరుణాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా చేస్తున్నప్పటికీ కొన్ని పనులు సర్పంచులు చేయకుంటే మీరే డబ్బులు పెట్టి చేయించాలని ఎంపీడీవో వేధిస్తున్నారని ఆరోపించారు. మండంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు నోడ్యూ సర్టిఫికెట్ పంచాయతీ కార్యదర్శి ఇవ్వడం లేదని వెంటనే తనకు ఇప్పించాలని కోరుతూ ఎంపీడీవోను ఆశ్రయించాడు. దీంతో వెంటనే అతనికి నోడ్యూ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎంపీడీవో ముస్త్యాల కార్యదర్శి నవ్యకు ఫోన్ చేసి చెప్పాడు. కాగా, నోడ్యూ సర్టిఫికెట్ ఇచ్చేందుకు కార్యదర్శి సిద్ధంగా ఉన్నా సరిఫికెట్ కావాలని కోరుకున్న కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు ఉండడంతో సదరు వ్యక్తులు గ్రామ పంచాయతీకి వచ్చి ఎలాంటి నోడ్యూ సర్టిఫికెట్ ఇవ్వొద్దని, ఇస్తే తాము ఆత్మహత్య చేసుకుంటామని అనడంతోపాటు అభ్యంతర పత్రాన్ని అందించారు. నోడ్యూ సర్టిఫికెట్ ఇవ్వనందుకు ఎంపీడీవో నవ్యను సస్పెండ్ చేస్తూ వీరన్నపేట కార్యదర్శి రాంబాబుకు ముస్త్యాల జీపీకి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మండలంలో జరిగిన ఘటనపై ఎంపీడీవో కలెక్టర్‌కు నివేదిక పంపించారు. దీంతో ఎంపీడీవో తీసుకున్న నిర్ణయంతో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీవో అలీకి కార్యదర్శులకు, తాజాగా ఎంపీడీవో కార్యదర్శులకు వివాదం తలెత్తడం గమనార్హం. మరోవైపు ఎంపీపీతోపాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కలిసి ఎంపీడీవో, కార్యదర్శులు కలిసి ఉండే విధంగా సఖ్యత కుదిర్చేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.

### నేడు కడవేర్గుకు ఎమ్మెల్యే రాక

చేర్యాల, జూన్ 19 : మండలంలోని కడవేర్గు గ్రామానికి మంగళవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రానున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా మండలంలోని కడవేర్గు గ్రామంలో నిర్వహించే విద్యాదినోత్సవానికి ఎమ్మె ల్యే హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్, జూన్ 19 : టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్సిల్, కొరియర్, కార్గో సేవలను ప్రజలు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేశ్ సూచించారు. సోమవారం హుస్నాబాద్ బస్టాండ్ ఆవరణలోని కార్గో, కొరియర్ కార్యాలయంలో లాజిస్టిక్ పార్సిల్ సేవలు ప్రారంభమైన నేటితో నాలుగో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ తక్కువ ధరలతో కొరియర్, పార్సిల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ నర్సయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీధర్, డిపో సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేశ్, సిబ్బంది

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బూక్య సునిత D/o. రాములు నాయక్ W/o. యం. తిరుపతి R/o. మొర్రాపూర్ మం|| ముస్తాబాద్ జిల్లా సిద్దిపేట గారు ''మార్టిగేజు'' లోను నిమిత్తము సిద్దిపేటలోని ప్రశాంత్‌నగర్‌లో సర్వేనెం.2192/2 లో ప్లాటు నెం.7 యొక్క విస్తీర్ణం 232.33 చ.గ.లు & ప్లాటు నెం.8 యొక్క విస్తీర్ణం 200 చ.గ.లు మొత్తం విస్తీర్ణం 432.33 చ.గ.లను ICICI బ్యాంక్ లి|| సిద్దిపేట బ్రాంచ్ వారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ బూక్య సునిత గారు ఇట్టి ప్రాపర్టీని నందెల్లి వారిజ@ ఎ.వారిజ W/o. శ్రీధర్‌రావు R/o. సలీంనగర్, హైదరాబాద్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 9237/2016 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం. 1253/2012 పోయినదని బూక్య సునిత గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని లేదా పై ప్రాపర్టీ పైగాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI బ్యాంక్ లి|| సిద్దిపేట బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

Sd/-**సాన చంద్రమోహన్,** అడ్వకేట్
(TS/138/1995)
ఫ్లాట్ నెం.303 శ్రీసాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్ సెల్: 9666077777/9141499999